

ఆ రోజుల్లో నేను అక్కయ్యగారింట్లో వుండి 'బి. ఏ' చదువుతున్నాను. అక్కయ్యకు మామగారు లేరు. పెత్తనమంతా అత్తయ్యగారిదే కాలేజీలో లెక్చరర్ చేస్తున్న బావ కూడా అత్తయ్యగారికి లొంగి వుండవల్సిందే! దానికి కారణం లేకపోలేదు. ఆవిడకు బావ ఒక్కడే కొడుకు. అందుచేత ఆవిడ మనస్సు కష్టపెట్టడం యిష్టంలేక ఆవిడ ఎలాచెబితే అలా చేసే వాడు. ఆ ఏడాది, యింటిపన్నులు బాగా ఎక్కువచేస్తారనీ, పై వూళ్ళనుండి ఆఫీసర్లు చెప్పా పెట్టకుండా చటుక్కున వస్తారనీ, ఊరంతా అట్టుడికి నట్టుడికి పోయింది ఈ వార్త అమ్మలక్కలు అత్తయ్యగారి చెవినివేసారు అద్దెకిచ్చారని చెపితే, పన్ను మరీ విపరీతంగా వేస్తారనీ, అందుచేత అద్దెకిచ్చినా, ఉన్నవాళ్లను, కూతుళ్లనీ, కొడుకులనీ చెప్పుకుంటే సరిపోతుందని, ఆ నాల్గురోజులు తలుపులు తీసేసికొనివుంటె మంచిదని, మరికొందరు, యీ పన్నులు ఎలా తక్కువ పడేటట్లు చేసుకోవాలో తెలియక తికమక పడుతున్నారు, యిల్లు కలిగి అద్దెకిచ్చిన యజమానులు. అత్తయ్యగారికి అదే సమస్య వచ్చిపడింది.

అత్తయ్యగారింట్లో కూడా ఒకభాగం అద్దెకిచ్చారు. వెంకట్రామయ్యగారని ఆయన యింజనీరు, ఆయన అత్తగారిల్లు వూళ్ళోనే. ఆలోచించగా అత్తయ్యగారికి అమోఘమైన ఆలోచన ఒకటి వచ్చింది. వెంకట్రామయ్యగారిభార్య శాంతను పిలిచి 'అమ్మాయీ! ఆ పన్నులువేసే ఆయన వచ్చినప్పుడు, నువ్వు సామానంతా, ఒక కొట్లో పెట్టేసి, తాళంవేసి, ఎలాగూ మీ అమ్మగారి దీవూరే కాబట్టి. నువ్వూ, ఆయనా, కాస్త ఆ నాల్గురోజులూ మీ వాళ్లింట్లో వుండండి తల్లీ! నేనీ ఖులుపు లన్నీ తీసేసి, ఎవ్వరికీ అద్దెకివ్వలేదని చెప్తాను. ఉన్నవాళ్లను కూతుళ్లనీ, కొడుకులనీ చెపితే ఎవ్వరూ నమ్మడంలేదుట! పన్నులు మరీ ఘోరంగా వేస్తున్నారట! కాస్త యీ వుపకారంచేసి పెడుదు తల్లీ! మీరైనా ముగ్గురే కాబట్టి, యిలా అడుగుతున్నాను నలుగురున్నవాళ్లయితే నేను అడగక పోదును ఏమమ్మా! ఏమంటావు!' అన్నారు అత్తయ్యగారు శాంతను బతిమాలుతూ.

శాంతకు, అత్తయ్యగారంటే చాలా అభిమానం. వాళ్లపాప రాధకు కాస్త వొంట్లో వెచ్చగావుంటే, అత్తయ్యగారి దగ్గరకు పరిగెత్తుకు వస్తుంది అసలి పాపను పెంచడంలో ఎక్కడో వూళ్లో వున్న అమ్మగారికంటే శాంతకు ప్రక్కనున్న అత్తయ్యగారే బాగా అందుబాటులో వుంటారు. అదీగాక శాంత సహజంగా ఎర్దుకుపోయే స్వభావంకలది. అందుచేత 'అలాగే లెండి! దీనిని మీరింతగా చెప్పాలా? వాళ్ళు పేటలోకి వస్తున్నట్లు తెలియగానే మా వాళ్లింటికి వెళ్లిపోతాం!' అన్నది.

పాపం! అన్నట్లుగానే శాంత పేటలోకి పన్నులువేసే వాళ్ళు వస్తున్నారని తెలియగానే సామానంతా సర్దేసి వాళ్లమ్మ గారింటికి వెళ్లిపోయింది. వెంకట్రామయ్య గారు మాయింటి ఛాయలకే రావడం మానేసారు వస్తాడు, వస్తాడనుకొన్న యముడు లాంటి ఆ ఆఫీసరు కాస్తా ఒకనాటి మధ్యాహ్నం, బావ భోజనం చేస్తుండగా వచ్చాడు ఏ వూళ్ళో వాళ్ళని ఆవూళ్ళోనే వేస్తే, మొగమాటాలూ, తెలిసినవాళ్ళు కావడం, యిలాంటివన్నీ వుంటాయినీ, ఆఫీసర్లకు పైవూళ్లవాళ్లనే వేసారు. అందుచేత అత్తయ్యగారిది ఆవూరేలయినా, ఆ వచ్చినాయన ముక్కూ మొగమూ. ఎవరికీ తెలియదు అత్తయ్యగారు యిల్లు

చూపిస్తుండగా, బావ గబగబా భోజనం ముగించుకొని వచ్చి నిల్చున్నాడు ఆయన యిల్లంతా చూశాడు. ఎక్కడా అద్దెకిచ్చిన జాడలేమీ కనపడ్డంలేదు. అత్తయ్యగారు తన పథకం పారినందుకు సంతోషిస్తుండగా పెరట్లోకివచ్చి రెండేసిగావున్న నీళ్ల గదులనూ దొడ్లనుచూసి ఒక్కరే వుంటు న్నప్పుడు యిలా రెండేసి కట్టా రెందుకు? అని అడిగాడు అనుమానంగా. బావకేం చెప్పాలో తెలియక తికమకపడు తుంటే అత్తయ్యగారు 'పదిమందికల వాళ్లం నాయినా! ఏదైనా కథాకార్యం వచ్చినప్పుడు అందరూ వస్తే తలతొక్కి డిగా యిబ్బందిగా వుంటుందని అలా కట్టించాం' అన్నారు ఆయన ఏమను కున్నాడో, ఏమో, మొహంలో ఏ భావమూ కనపడనీయకుండా, గబగబా వెళ్లిపోయారు అత్తయ్యగారు తృప్తిగా నిట్టూర్చి, శాంతకు కబురుపెట్టారు.

వెంకట్రామయ్యగారు కుటుంబంతో సహా వచ్చారు. హాయిగా వూపిరి పీల్చు కున్నట్టయిందాయనకు. శాంతా వాళ్ల పుట్టింటివాళ్లు పదిమంది కలవాళ్లు బాగా మోతుబరులు వ్యవసాయంతప్ప మరే వ్యాపకమూలేదు. ఆరుగురన్నదమ్ములూ కలిసేవుంటున్నారు. వాళ్లది లంకంత యిల్లు క్రిందంత అద్దెకిచ్చి మేడమీద, ఆ కుటుంబమంతా వుంటున్నారు. ఆయిల్లు వాకిలిచూస్తే అదో యిల్లులా అని పించదు. ఎక్కడచూసినా, మనుష్యులూ సందడి అదో తిరణాల్లా వుంటుంది. అది వెంకట్రామయ్యగారికి అంతగా నచ్చదు. అందుకే ప్రశాంతగా వుంటుందని అత్తయ్య గారింట్లో అద్దెకుదిగారు. ప్రొద్దుట వచ్చిన శాంత పనులన్నీ పూర్తిచేసికొని మధ్యాహ్నం వాళ్లపేటలో జరిగిన తమా షాలు చెప్పడం ప్రారంభించింది.

'అత్తయ్యగారూ! మా పేటలో నర సింహంగారని పేరుమోసిన డాక్టరుగా రుండేవారు. ఆయనపోయి రెండుమూడే ళ్ళయింది. వాళ్లింట్లో ఆయన భార్యా, పిల్లలు, ఒకభాగంలోవుండి, రెండుభాగాలు అద్దెకిచ్చారు. నీళ్లు పేట మొదటి యింట్లోకి ఆఫీసరు వచ్చేటప్పటికి, గబ గబా తలుపులు తీసేసి, కూర్చున్నారు. ఆయన రాగానే 'అంతా మావాళ్లే! మా అబ్బాయిలు. ఎవరివంట వాళ్లు చేసుకుం టున్నాం. కావలసినవాళ్లం కాకపోతే తలు పులు, యిలా తీసేసి తిరుగుతామా?' అని అన్నారు. ఆయన సరేనని వెళ్లిపోతూ ఎందుకో వెనక్కుతిరిగి చూశాడు. అటు ప్రక్కభాగానికి 'సుందరామయ్య చౌదరి— బి. ఏ. బి. యల్' అనీ, యిటుప్రక్కభాగా నికి, 'పురుషోత్తమశెట్టి, యం.ఏ', అనీ బోర్డులు కన్పించాయట. నరసింహంగా రేమో బ్రాహ్మణులు ఆయన వాటికేసి తిరిగిచూసి చిరునవ్వు నవ్వుతూ 'ఇవేమి టమ్మా' అంటూ వెళ్లిపోయాడట. ఎంత జాగ్రత్తపడ్డా బోర్డులు తీసివేయడం మర్చి పోయి నందుకు, అంతా తెల్లబోయి, ఆ పైన హాయిగా అంతా నవ్వేసుకున్నారు. ఏమిటో మనబాధ మనదీ, వాళ్లడ్యూటీ వాళ్లది.

ఇంక మాయింట్లో చిత్రం వినండి! క్రిందంతా అద్దెకిచ్చాం కదా! అలాగే చెప్పారు. అబద్ధాలాడడానికి ఒకరాయిద్దరా చెప్పండి! తర్వాత మేడమీది కొచ్చారు. మేమే వుంటున్నామని నిజంచెప్పినా నమ్మరే! ఆ స్నానాలగదులు, వంటిళ్లు చూసి, అన్నదమ్ములం, వేర్వేరుభాగాల్లో వుంటున్నామంటే, పై అనుభవాన్నిబట్టి కాబోలు. నమ్మలేనట్లు చూసి వెళ్లి పోయారు వన్ను ఎక్కువపడితే పడింది, నిజంచెప్పినా నమ్మలేదని మావాళ్లు బాధ పడుతున్నారు'— అని శాంతయింట్లో పని చేసుకోవడానికి వెళ్లిపోయింది.

శాంతచెప్పిన సంగతులు వింటుంటే, శాంతతోపాటు నాకూకూడా పొట్టచెక్క లయ్యేటట్లు నవ్వువచ్చినా అత్తయ్యగారు కోప్పడతారని వూరుకున్నాం. వెంకట్రా మయ్యగారికి రోజూ సాయంత్రంపూట అలా పార్కుకు వెళ్లే అలవాటు. ఆరోజు పార్కులో కూర్చొని రేడియోలో వస్తున్న వాద్యసంగీతం వింటూ, పరధ్యానంగా కూర్చున్నారు. ఇంతలో ఎవరో అమాం తంగా, ఆయనమీదపడి 'ఒరేయ్! వెంకూ! ఈ వూరొచ్చింది మొదలు, ఎక్కడికి వెళ్లినా, ఏ పనిచేసినా, కళ్లన్నీ నీకోసమే వెదుకుతున్నాయిరా! సమయానికి నీఅడ్రసు పారేసుకున్నాను. ఈ వూరొచ్చి, నిన్ను కలుసుకోకుండా వెళ్లిపోతానేమోనని ఎంత బాధపడ్డా ననుకొన్నావ్! పద! పద! హోటలు మెతుకులతో నాలిక చచ్చి పోయింది. పిండివంటలతో సహా భోజనం పెట్టంది ఒప్పుకోను. పెళ్లికి రాలేకపోయి నందుకు నా కిప్పుడు నువ్వు నిజంగా విందుభోజనం పెట్టాలిరా!' అంటూ గట్టిగా కావలించుకున్నాడు.

వెంకట్రామయ్యగారు ఆశ్చర్యంలోనుండి తేరుకొని 'హరి! నీ! నువ్వట్రా శాస్త్రి! ఎవరో అనుకొన్నాను అలాగేరా! భోజనాని కేం భాగ్యం! ఇంతకూ నువ్వు వూరేం పనిమీద వచ్చినట్టు? మా యిల్లిక్కడే! రెండడుగులు!' అంటూలేచారు. వెంకట్రా



# ఆంధ్రసచిత్రవారపత్రిక

## 1969 దీపావళి కథల పోటీ

ఎప్పటివలెనే ఈ సంవత్సరం కూడా 'ఆంధ్రసచిత్ర వారపత్రిక దీపావళి కథల పోటీ' నిర్వహించపోతున్నదని తెలపటానికి సంతోషిస్తున్నాము. రచయితలందరూ ఎప్పటి వలెనే మాతో సహకరించి ఈ పోటీని జయప్రదం చేస్తారని ఆశిస్తున్నాము.

**మొదటి బహుమతి రు. 2300**

**రెండవ బహుమతి రు. 1600**

**మూడవ బహుమతి రు. 550**

### నిబంధనలు

1. కథలు ఇంతకిముందు అచ్చులవని స్వంత రచనలై ఉండాలి. ప్రతి కథతోనూ రచయిత అది తన స్వంత రచనేనని, దేనికీ అనువాదంకానీ, అనుసరణకానీ కాదని హామీ రాసి పంపాలి. ఈ హామీలు వేరేకాగితం మీద కాకుండా కథ వ్రాతప్రతి మీదనే రాసి ఉండాలి.

2. కథలు తెలుగువారి జీవితానికి సంబంధించి ఉండాలి.

3. వ్రాతప్రతి మీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. కాగితానికి ఒక వైపు మాత్రమే సిరాతో రాయాలి. రచయితపేరు, పూర్తి చిరునామా కూడా వ్రాతప్రతి మీద స్పష్టంగా రాయాలి. రచనలు 12 అరఠావు (ఎక్సర్సయిజు నోట్‌బుక్ పేజీకి రెండురెట్లు) పేజీలకు మించరాదు.

4. కవరుమీద "దీపావళి కథల పోటీకి" అని స్పష్టంగా రాయాలి. పోటీకి రచనలు 'సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టిస్ట్రీట్, మద్రాసు—1'కి పంపాలి.

5. పోటీ గడువు తేదీ 30—8—69. ఆ తర్వాత మా కార్యాలయానికి చేరిన కథలని మామూలుగా ప్రచురణకి పరిశీలిస్తాము.

6. పోటీలో బహుమతి పొందిన కథలని 'దీపావళి ప్రత్యేక సంచికగా' వెలువడే 7—11—69 తేదీ గల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో ప్రచురిస్తాము.

7. పోటీ తుది నిర్ణయం ఆంధ్రసచిత్ర వారపత్రిక సంపాదకుడిదే. ఈ విషయమై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలూ జరపడానికి వీలులేదు.

8. వ్రాతప్రతులని ఎటువంటి సందర్భంలోనూ తిప్పి పంపడానికి సాధ్యం కాదు. పోటీలో పాల్గొనేవారు తమ రచనలతో తపాలా బిళ్ళలు అతికించిన స్వంత చిరునామాకల కవర్లు పంపనవసరం లేదు.

9. పోటీలో బహుమతి పొందని మామూలుగా ప్రచురణకి స్వీకరించిన కథల రచయితలకి ఆ విషయం ప్రచురించే ముందు తెలుపుతాము.


## తానొకటి తలిస్తే

మయ్యగారి వాక్యం పూర్తి కానేలేదు. శాస్త్రి చిరాకుపడుతూ 'స్వర్గానికి వెళ్ళినా సవితిపోరు తప్పదన్నట్టు! ఆపరా బాబూ! ఇప్పుడుకూడా నా పని గొడవఎత్తకు! కాస్సేపు కులాసాగా కాలం గడుపుదాం పద! మీవాళ్ళంతా కులాసాయేనా?' అంటూ శాస్త్రి పేరుపేరునా అన్నీ అడుగసాగేడు. ఇద్దరూ మాట్లాడుకుంటూనే గుమ్మంలోకి వచ్చేసారు. వెంకట్రామయ్యగారు 'శాంతా! శాంతా!' అంటూ వీధితలుపు తడుతూ పిలుస్తున్నారు. శాస్త్రి ఆ యింటినిచూస్తూనే నిర్ఘాంతపోయి 'ఒరే! యిదేమిట్రా! ఇదేదో మయసభలాగుందిరా! నిన్నమధ్యాహ్నం నేనీ యింటికి వచ్చాను. ఎక్కడా కాపరమున్న చాయలే లేవు! ఇప్పుడేమో యింత అర్ధాంతరంగా నువ్వు ప్రత్యక్షమయ్యావు! ఈయిల్లు యింటి ముందు తోటా అందంగా ఉండడాన్ని యీ యిల్లు ప్రత్యేకంగా గుర్తుండిపోయింది. పోనీ యివ్వాళే దిగేవనుకోవడానికి, యీ రోజా మంచిదికాదే! పైగా పట్టింపులు చాలా ఎక్కువకదా?' అన్నాడు.

వెంకట్రామయ్యగారు 'ఇంతకీ! నువ్వీ వూరు 'వాల్యుయేషన్ ఆఫీసర్' క్రిందా వచ్చింది?' అన్నారు అసలు రహస్యం పసికడుతూ. అప్పుడే హాల్లోకి వచ్చిన శాంతను, పాపనుచూస్తూ శాస్త్రి 'అయితే నా మూలాన్ని మీరు అజ్ఞాతవాసంలో వున్నారన్నమాట!' అన్నాడు. జరిగిన నాటకం యిద్దరూ గ్రహించారు. గట్టిగా పొట్ట చెక్కలయ్యేటట్లు నవ్వుకొన్నారు. కాస్సేపటికి తెప్పరిల్లి వెంకట్రామయ్యగారు 'పాపం! వీళ్ళు చాలా మంచివాళ్ళురా వీలయితే నన్ను కొంత తక్కువపడేట్లు చూడు!' అన్నారు. శాస్త్రి విచారంగ మొహంపెట్టి 'వీల్లేదురా! వెంకూ! కాగితం అప్పుడే పైకి వెళ్ళిపోయింది. వచ్చేటప్పటికి నువ్విక్కడే వుండివున్నట్లయితే మన ప్రాణస్నేహాన్నిబట్టి, వీలైన సహాయం చేసివుందును'—అన్నాడు.

అంతా వింటున్న అత్తయ్యగారు, తన అంతగా ఆలోచించి వేసిన ప్లాను పెద్ద వండుతు తెల్లబోయారు!